


# ఒక జోడీ కథ

హార్ధిక

అచ్యుతపురం పాతూర్లో వున్న వెంకటరమణ టూరింగ్ టాకీస్ ఎమ్. శివశంకర్‌ది. రిలీజయిన ప్రతి చిరంజీవి సినిమా మొదట అందులో ఆడాల్సిందే. అందుకోసం ఆయన ఎంతైనా ఖర్చు చేస్తారు. కారణం ఆయన ఒక్కగానొక్క కూతురు రత్నమాల చిరంజీవికి వీరాభిమాని. చిరంజీవి ఆటన్నా, ఫైట్సన్నా పూనకం వచ్చినట్లు అయిపోతుంది అంత పిచ్చి. శంకర్‌కి ముగ్గురు కొడుకుల తర్వాత కాస్తంత ఎడంగా పుట్టింది రత్నమాల. పెద్దకొడుకు రంజిత్ ఇక్కడి ఆస్తి వ్యవహారాలు చూస్తుండగా మిగిలిన ఇద్దరూ అమెరికాలో స్థిరపడ్డారు. అన్నలు రత్నమాల మీద ఈగ కూడా వాలనివ్వరు. గారాబం వల్ల సహజంగానే పెంకిగా తయారైంది.

ఇప్పుడు రత్నమాలకి రెండు పదులు నిండాయి. యూనివర్శిటీలో ఎమ్.ఎస్.సి మైక్రోబయాలజీ రెండవ సెమిస్టర్ పరీక్ష రాసి ప్రస్తుతం ఎండాకాలం సెలవులు గడపటానికి స్నేహితురాళ్లతో ఊటీ వెళ్లింది. డిగ్రీ అవగానే పెళ్లి చేసి అమెరికా పంపుదామని శంకర్ ఆలోచన. అయితే కూతురు పై చదువులు చదువుతానని మొండికేయడంతో కాదనలేక ఊ కొట్టాడు. బెజవాడకు ఇరవై కిలోమీటర్ల దూరంలో బకింగ్‌హాం కెనాల్‌కు ఇరు వైపులా పచ్చటి పొలాల మధ్య వుంది అచ్యుతపురం. కాలువకు కుడివైపు పడమరగా పాతూరు, వంతెన దాటి తూర్పుకెళ్తే కొత్తూరు ఊరికి కాస్తంత ఎడంగా దక్షిణాన వుంది వంతెన. దానికి ఇరువైపులా వున్నాయి వెంకటరమణ హాలు. శ్రీనివాసా థియేటర్.

శ్రీనివాస థియేటర్ సిహెచ్ రామయ్యది. దానికి 200 గజాల దూరంలో వుంది టి. సుబ్బారావు మరో పదిమంది భాగస్తులతో కలిసి కట్టించిన 'పవ నక్షత్ర' సినిమా హాలు. సుబ్బారావుకు ఒక ఆశ. చిరంజీవి సినిమా రీలీజుకు తెచ్చుకోవాలని, కానీ ఇంత వరకూ శంకర్‌తో నెగ్గలేకపోయారు. శంకర్‌కు మెట్ట మాగాణి కలిపి దాదాపు వంద ఎకరాలు పొలం వుంది. ఊర్లోనే అందరి కంటే పెద్ద రైతు. రామయ్య, శంకర్, సుబ్బారావు మంచి స్నేహితులు. రామయ్యకు ఇద్దరు కూతుళ్ల తర్వాత ఒక్కడే కొడుకు. ఒక్క కూతురునైనా శంకర్ కొడుకుల్లో ఎవరో ఒకరికి ఇచ్చి చేయ్యాలనే అతని ఆశ. శంకర్ కున్న కులం పట్టింపు మూలంగా పడలేదు. విధిలేక తన బావమరిదికి పెద్ద కూతుర్నిచ్చి అతన్ని తన వ్యాపార వ్యవహారాలు చూడడానికి దగ్గర పెట్టుకున్నారు. రెండో కూతుర్ని అమెరికాలో స్థిర పడ్డ తన కులం కుర్రాడికి ఇచ్చి చేశాడు. కొడుకు కూడా ప్రస్తుతం అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. అతను రత్నమాల కంటే నాలుగేళ్లు పెద్దవాడు.

అందరిని కలుపుకుపోయే తత్వం గల శివశంకర్ ఆ ఊరికి సర్పంచి. కాబట్టి మకుటం గల మహారాజే. ఇక సుబ్బారావు ఇరవై ఎకరాల రైతు. కులం దన్నుతో పాటు చిన్నా చితక వ్యాపారాలు కూడా చేస్తుండడంతో ప్రజాభిమానం ఇతనికి పుష్కలంగా వుంది. ఐనా బ్రతకనేర్చిన వాడు కాబట్టి స్నేహితుని అధికారానికి ఎదురు వెళ్లలేదు. డబ్బున్న స్నేహితుని చేతిలో అధికారం కూడా వుంటే వాడి కంటే మనకే మంచిదనేది అతని సిద్ధాంతం. కాగా ఇతను తన ఇద్దరు డబ్బున్న స్నేహితులకు, మధ్య తరగతి వారికి, పేదవాళ్లకు మధ్య వారధిగా పని చేస్తూ అందరి పనులు చక్కపెడుతుంటాడు. తన ఇద్దరు కొడుకుల్ని కూడా స్నేహితుల పిల్లలతో పాటు అమెరికాకి చేర్చాడు. అతని కూతురు శ్రావణి రత్నమాలతో కలిసి యూనివర్సిటీలో చదువుతోంది. మొత్తానికి మనుషుల మధ్య కులాల మధ్య పొరపొచ్చాలు రాకుండా, అధికార ఆదాయాల సర్దుబాట్లతో బయటకి ప్రశాంతంగా పచ్చని పొలాల మధ్య వెచ్చగా వుంది అచ్యుతాపురం.

***

అమావాస్యకు రెండు రోజుల ముందు రాత్రి పది గంటల సమయం. తొలి ఆట సినిమా వదిలి పెట్టి అర్ధగంట అయ్యింది. గుంపులు గుంపులుగా జనం. గుడ్డి వీధి దీపాల వెలుతురులో వడివడిగా ఇళ్లకు చేరుకున్నారు. ఊరంతా సద్దుమణిగింది. రెండో ఆట సినిమా మొదలైంది. వెంకటరమణ 'థియేటర్‌లో 'ఇంద్ర' సినిమా పదోసారి చూసి, కాలువ అవతల కొత్తూరులో వున్న శ్రీనివాసా థియేటర్ ఎదురుగా వున్న ఎస్టీడి బూత్ నుంచి తన మిత్రులతో కాసేపు మాట్లాడి వెనుతిరిగాడు వీరబాబు.

వంతెన దాటి తిరిగి పాతూర్లోని నిర్మానుష్యమైన వీధుల గుండా హరిజనవాడ కవతల పొలిమేర కానుకొని గవర్నమెంటు పోరంబోకు ఆక్రమించి వేసిన పది ఇళ్లల్లో నట్టనడుమ వున్న తన ఇంటికేసి ఒంటరిగా నడక సాగించాడు.

రెడ్డి వీధి నుంచి నాయుడు పేట మీదుగా వేణుగోపాల స్వామి గుడి దాటి ఊరి చివర్న గల స్కూలు ఆవరణలోకి ప్రవేశించాడు. స్కూలును, వాడను వేరుచేస్తూ వుంది దట్టమైన తోట. ఊడలు దిగిన మర్రిచెట్లు దాన్ని పెనవేసుకొని పెరిగిన వేపచెట్లు. కొంచెం దూరంలో చింతచెట్లు. వీటన్నిటికి ప్రాకారంలా మామిడి చెట్లు. వాటిని వాడను వేరుచేస్తూ తాటిచెట్లు. దెయ్యాల తోపు అంటారు దాన్ని. మసక చీకట్లో తోపులోకి అదృశ్యమైన కాలిబాట వంక చూస్తూ సినిమాలో వీక్షించిన నరమేథం గుర్తుకు రాగా, పచ్చని పొలాల పై నుంచి కాలవ మీదుగా వీచిన చల్ల గాలికి వీరబాబు మెడపై రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఆ గాలి స్కూలు మైదానాన్ని స్పృశించి జడలు విరబోసుకున్న దెయ్యాల తోపులోకి వెళ్లి అదృశ్యమైంది.

స్కూలు ఆవరణలో వున్న ఎలక్ట్రిక్ లైట్లు కొంత మేర చీకటిని తోపులోనికి తరుముతున్నాయి. తోటలో అంతా అంధకారం. ఆ చీకటిని దాటి వెళ్లగలిగితే వాడలో లైట్లు తన ఇంటికి భద్రంగా చేరుస్తాయి. గుడి ఆవరణలో వున్న కుమారస్వామి కాకా హోటల్‌లో నులక మంచం మీద కూర్చుని కనకయ్య తాగుబోతు రామశర్మ స్వామితో బాతాఖానీ కొడుతున్నాడు. వాళ్లని దాటుకుని వచ్చేటప్పుడు స్వామి తనకేసి పలకరింపుగా కళ్లతో నవ్వడం గమనించి నడకలో వేగం పెంచాడు. కనకయ్యను చూస్తే ఆవేశంతో గుండె వేగం పెరిగిపోతుంది. ఒళ్లంతా కారం పూసినట్లు కంపరమెత్తిపోతుంది.

స్కూలు దాటుతూ వెనక్కి తిరిగి చూశాడు. కనకయ్య కొంతదూరం వచ్చి వెనక్కి తిరిగి వెళుతున్నాడు. రామశర్మ ఏవో సైగలు చేస్తూ తనని పిలవడం గమనించాడు. శర్మ సైగలకు ఆగకుండా తోపులోకి పరిగెట్టాడు వీరబాబు. అదే అతని పాలిట మృత్యువయింది.

***

తెల్లారింది! ఊడల మర్రికి పదిగజాల దూరంలో చింత చెట్టు కింద తల పగిలి చచ్చిపడి వున్నాడు వీరబాబు. అతనికి ఎనభై గజాల దూరంలో కాల్వ గట్టుకు దగ్గరలో ఓ గోతిలో స్పృహ తప్పి పడివున్నాడు రామశర్మ. అతని పక్కన రక్తంతో తడిసిన కర్ర. ఆ రక్తం వీరబాబుదని పోలీసులు తేల్చారు. కనకయ్య పరారీలో వున్నాడు. స్వామి తెల్లవారు ఝామునే మొదటి బస్సుకు, తన అన్న కూతురి పెళ్లికి గుడివాడ ప్రయాణం అయ్యాడు. పోలీసులు వీరబాబు శవానికి పోస్టుమార్టం చేసి షుమారు 11.30గంటలకు ప్రాణం పోయిందని తేల్చి, శవాన్ని అతని తల్లికి, తాతకు అప్పజెప్పారు. రామశర్మను అరెస్టు చేశారు. షాక్‌తో అతనికి నోట మాట లేదు. పైగా 102 జ్వరం. ఒళ్లంతా ఒక్కటే దుర్గంధం, శ్వాస కూడా కంపు కొడుతోంది. మరింక మద్యం తాగితే వారం కూడా బతకదని డాక్టర్లు తేల్చారు. ఉరిశిక్ష పడకపోతే శర్మ అదృష్టవంతుడేనని జనం గుసగుసలు. శర్మను పోలీసులు గుంటూరు జైలుకి తరలించి అక్కడ్నించి హాస్పిటల్‌లో పడేశారు. గుంటూరు గవర్నమెంటు హాస్పిటల్‌లో ఔత్సాహికులైన డాక్టర్లు మెడికల్ కాలేజీ స్టూడెంట్లకు ఓ టెస్ట్ కేసయ్యాడు శర్మ. తన శరీరాన్ని వాళ్లకప్పగించి మద్యం ఎలాగూ దొరకదు కాబట్టి అంతకంటే కిక్‌నిచ్చే ధ్యానంలోకి వెళ్లిపోయాడు మౌనంగా దేవుణ్ని వెతుక్కుంటూ. అతని ఆరోగ్యం కుదుటపడసాగింది.

తెల్లారింది! ఊడల మర్రికి పదిగజాల దూరంలో చింత చెట్టు కింద తల పగిలి చచ్చిపడి వున్నాడు వీరబాబు. అతనికి ఎనభై గజాల దూరంలో కాల్వ గట్టుకు దగ్గరలో ఓ గోతిలో స్పృహ తప్పి పడివున్నాడు రామశర్మ. అతని పక్కన రక్తంతో తడిసిన కర్ర.

కేసు హ్యాండిల్ చేసిన ఇన్‌స్పెక్టర్ మాధవ్ రామశర్మని దోషిగా తేల్చి ఫైలు మూసేశాడు. అతను మూడు నెలల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ మీద తెనాలి ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయాడు. మరో మూడు నెలల్లో పెళ్లాం పేరు మీద గుంటూరు రోడ్డులో లక్షలు విలువ చేసే స్థలం కొన్నాడు. రామశర్మ బంధువులు కాని, అన్నకాని, ఆఖరికి భార్య కాని కనీసం చూడడానికి కూడా వెళ్లలేదు. మౌనమే సమాధానమయిన రామశర్మకి లైఫ్ సెంటెన్స్ ఇచ్చింది కోర్టు.


***

వీరబాబు తల్లి పద్మావతి. ఆ ఊరి స్కూలుకు హెడ్‌మాస్టర్. ఇరవై నాల్గేళ్ల క్రితం ఆమె గుంటూరు నుంచి అచ్యుతాపురం వచ్చింది. స్కూలులో టీచర్‌గా పనిచేయడానికి.

కనకయ్య మేనత్త కొడుకు థామస్. జీవితంలో

కనకయ్య ఏమేమి సాధించాలని కలలు కన్నాడో థామస్ అవన్నీ సాధించి చూపేవాడు. చదువుకు ఏడవతరగతిలో స్వస్తి చెప్పి తండ్రి మిగిల్చిన రెండెకరాలతో పాటు మరో పదెకరాలు కౌలుకు సాగు చేస్తూ, అక్కతో సహా ముగ్గురు చెల్లెళ్ల పెళ్లిళ్లు చెయ్యడంలో కనకయ్య జీవితం సగం గడిచిపోయింది. థామస్ కనకయ్య కంటే ఎనిమిదేళ్లు చిన్నవాడు. చిన్నప్పటి నుంచి అతనిని అంటిపెట్టుకుని తిరుగుతుండేవాడు. కనకయ్య అతనిని బాగా చదువుకోమని, జీవితంలో పైకి రమ్మని ప్రోత్సహించడంతో పాటు డబ్బు సాయం కూడా చేసేవాడు. అతను చదువుకొని మంచి గవర్నమెంటు ఉద్యోగం సాధిస్తే తన ఆఖరి చెల్లెల్నిచ్చి పెళ్లి చేద్దామని అతని ఆశ. తన ఆశలు బహిరంగంగా బయటపెట్టడంతో అతని చెల్లి స్నేహలత కూడా థామస్ పై ప్రేమ పెంచుకుంది. థామస్ గ్రాడ్యుయేషన్ పాసయ్యాడు.

పద్మావతి, థామస్‌లు స్నేహితులయ్యారు.




ఐఏఎస్‌కు ప్రిపేర్ అవ్వమని థామస్‌ను ప్రోత్సహించింది పద్మావతి. అతనికున్న రిజర్వేషన్‌తో ఐఏఎస్ సులభంగా సాధించవచ్చని, ఉద్యోగం కోసం ఇప్పుడే ప్రయత్నించవద్దని అతనిని సమాధాన పరిచింది. కావలసిన పుస్తకాలతో పాటు అదనపు ఇన్ఫర్మేషన్, గైడెన్స్ తన స్నేహితుల ద్వారా సమకూర్చిపెట్టింది. ఇక థామస్ కనకయ్య నుండి పద్మావతి కేసి మరలాడు. ఆమెతో ప్రేమలో పడ్డాడు. మొదటిసారి ప్రిలిమినల్స్, మెయిన్స్ దాటి ఇంటర్వ్యూలో వెనుదిరిగాడు. ఆమె వెన్నంటి వుండి ఇచ్చిన ప్రోత్సాహంతో రెండవసారి ప్రయత్నానికి సిద్ధమయ్యాడు. ఆలోగా గ్రామంలో వీళ్లద్దరి చనువు ఒక సంభాషణ అయింది.

కనకయ్య ఎంత గోల చేసినా, స్నేహలత వరదలా కన్నీరు కార్చినా, లెక్కచేయని 'ప్రేమ' థామస్, పద్మావతిల వివాహం జరిపించింది. బదులుగా థామస్ కుటుంబాన్ని కుల ద్రోహులుగా తీర్మానించి వాడ నుండి వెలివేయించాడు కనకయ్య. అదిగో అప్పుడే పొలిమేర డొంక ఆక్రమణకు గురి అయింది. మట్టిగోడలపై తాటాకు కప్పుతో పద్మావతి తన కాపురాన్ని థామస్‌తో కొనసాగించింది. స్నేహలత రోదన ఆగలేదు. మనోవ్యధగా మారిన ఆ 'శోకం' వీరబాబు పద్మావతి కడుపున పడడంతో స్నేహలత ఉరేసుకొని ప్రాణం తీసుకునేలా చేసింది. మేనకోడలి మరణానికి తప్పు తన మీద వేసుకుంటే కనకయ్య థామస్‌ను క్షమిస్తాడనే పిచ్చి ఆశతో తిండిమాని రోగం తెచ్చుకుంది థామస్ తల్లి. నాటుసారా తాగి మేనత్త దినానికి వచ్చిన కనకయ్య అందరి సమక్షంలో తన ఆవేదన వ్యక్తపర్చే కార్యక్రమంలో రేగిన వాదోపవాదాలు గొడవలకు దారి తియ్యగా కొట్టరాని చోట కొట్టి థామస్ ప్రాణాలు తీశాడు. పద్మావతి తన ముసలి మామయ్యను కొడుక్కి తోడుగా ఇంటికి తెచ్చుకోగా, కనకయ్య జైలు పాలవ్వడంతో అప్పటికి శాపనార్థాలు, చావులు తాత్కాలికంగా తెరమరుగైనాయి.

ఇదిగో మళ్లీ ఇన్నేళ్లకి వీరబాబు చావు గ్రామం చూడాల్సి వచ్చింది. అంతకంటే ఎక్కువగా పద్మావతి శోకం గ్రామ ప్రజల్ని కదిలించింది. కొన్ని రోజులు కంటినీరు పెట్టించింది. అచ్యుతాపురంలో పద్మావతి అడుగుపెట్టిన నాటి నుంచి శని ఆమె జీవితంలో చేసిన విలాపం జనం నోళ్ల నుండి మెదడు అంతరాళంలోకి ప్రయాణించి పక్షం రోజుల్లో అదృశ్యమయింది. ఒక జ్ఞాపకంగా మిగిలింది.

***

రామశర్మ తండ్రి వేణుగోపాలస్వామి గుడిలో అర్చకుడు. రామశర్మ అన్న విష్ణుశర్మ తండ్రి తరువాత గుడిలో అర్చకుడయ్యాడు. రామశర్మ పదవతరగతి వరకూ చదువుకొని బెజవాడ వెళ్లి కంపోజింగ్ పని నేర్చుకున్నాడు. పదేళ్ల క్రితం వరకూ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేశాడు. తండ్రి బతికుండగా గుడి మాన్యం కౌలు నుంచి ప్రాప్తించిన ధాన్యం కొంత పంపేవాడు. గారాబంగా పెరిగి భవిష్యత్తు గురించి ఆలోచన లేని రామశర్మ ఏకంగా ఏడుగురు పిల్లల్ని పుట్టించాడు.

అభివృద్ధి చెందిన టెక్నాలజీ రామశర్మను రోడ్డున పడేసింది. లెటర్ కంపోజింగ్ పై పనిచేసే మిషన్లు పోయి ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మిషన్లు, వాటి వేగంతో పోటీపడలేని రామశర్మని పనిలేని వాణ్ని చేశాయి. రామశర్మ తనకున్న ఒకే ఒక దిక్కయిన అచ్యుతాపురం తిరిగి వచ్చేశాడు. కొంతకాలం చిన్నా చితకా పనులు చేశాడు. తండ్రి గతించిన తరువాత అన్న ధాన్యం ఇవ్వడం బంద్ చేశాడు. దరిద్రాన్ని అర్థం చేసుకొని నిలబడి పోరాటం కంటే తప్పించుకుని తిరగడం సులభమనో ఏమో, సంసారాన్ని పెళ్లానికి వదిలేసి, 'మద్యాన్ని' మారు మనువాడాడు.

కనకయ్య జైలు జీవితం సమాప్తం అవగానే ఊరికి తిరిగి వచ్చాడు. అందరి కళ్లల్లో తనంటే కనిపించిన భయాన్ని పునాదిగా చేసుకొని జీవితం నేర్పించిన తెలివిని పెట్టుబడిగా చేసుకొని సులభదారుల్లో డబ్బు సంపాదించసాగాడు. చనిపోయిన చెల్లెలు, తన చంపిన బావ, వాడి కోసం చచ్చిన తన మేనత్త గుర్తుకు వచ్చినప్పుడల్లా తను కాసిన కాపుసారా తానే ఖాళీ చేసేవాడు. అదిచ్చే కిక్కులో పెళ్లాం మీద పిల్లల మీ ప్రేమ పుట్టుకొచ్చేది. పుట్టింది 'ప్రేమ' ని తెలియగానే చనిపోయిన స్నేహలత ఆమెను చంపిన 'ప్రేమ' కళ్లముందు వికటాట్టహాసం చేసేది. మరుక్షణంలో పెళ్లాన్ని కారణం లేకుండా వీరబాదుడు బాదేవాడు. పద్మావతి ఎదురైనప్పుడల్లా ఆమె అందానికి దాసోహమైన థామస్ గుర్తుకొచ్చేవాడు. ప్రేమకి అందానికి వున్న అనుబంధం ఒక ప్రకృతి నియమంగా కాక ప్రాణాల్ని హరించే వికృతిగా తోచేది అతనికి. అందగత్తె అయిన తన పెళ్లానికి ఏదో మొక్కు పేరిట గుండు కొట్టించేవాడు. కూతుళ్లిద్దరూ జడవేసుకోలేదెప్పుడు. నున్నటి గుళ్లతో లేదా జడలు కట్టిన మురికి మొహాలతో తండ్రి భావాల దారిద్ర్యానికి ప్రతిరూపంగా పెరిగి పెద్దవారయ్యారు. వళ్లంతా వాతలతో, మొహం మీద గాట్లతో, తన్నులు తింటే గాని నిద్రపట్టని శరీరంతో, మనస్సులో మొగుడి మీద కొండంత పగతో, పిల్లల మొహం చూసి చేసేది లేక అన్నీ అణిచిపెట్టుకొని భరిస్తోంది అతని భార్య. మద్యం కనకయ్యను, రామశర్మను దగ్గరకు చేర్చింది. విడదీయలేని స్నేహబంధం ప్రసాదించింది. ఒకే ఒక్క విషయం ఊరిని ఆశ్చర్యపరిచేది.

***

నాగార్జున యూనివర్సిటీ నుండి ఈ సంవత్సరమే ఎంబీఏ పాసైన వీరబాబు మరణించిన మూణ్ణెల్లకి అతని ప్రాణస్నేహితులు ముగ్గురు పద్మావతిని పరామర్శించడానికి అచ్యుతపురం వచ్చారు. అప్పటికే కోర్టు రామశర్మను నిందితుడిగా ఏడేళ్ల జైలుశిక్ష పడింది. కనకయ్య ఊరు తిరిగి వచ్చాడు. కనకయ్యే వీరబాబును చంపి ఆ నేరం తన స్నేహితుడైన తాగుబోతు రామశర్మ మీద వేసి వుంటాడని ఊరిజనం అనుకున్నారు. పద్మావతి కూడా అదే అభిప్రాయంతో వున్నా చేసేది లేక

లోలోపల కుమిలిపోతూ ఓ విధమైన వైరాగ్యం ఆవరించగా, మౌనంగా వుండిపోయింది.

కుమారస్వామి అనే వ్యక్తి రామశర్మ భార్యను కలిసి కోర్టులో కేసు ఫైలు చెయ్యమని, రామశర్మ ఈ నేరం చేసి వుండడని చెప్పాడు. రాత్రి 12.30 గంటల వరకు కనకయ్యతోనే వుండగా హత్య రాత్రి 11.30గంటలకు జరిగిందని పోలీసులు తేల్చారు. కుర్రవాడైన వీరబాబుని రామశర్మ ఎలా చంపగలడనే లాజిక్ పోలీసులకు , కోర్టుకి తట్టక పోవడం నిజంగా దురదృష్టకరమని వాపోయాడు. కుమారస్వామి తర్కానికి, అతనికి తన స్నేహితుల పట్ల వున్న సానుభూతికి, హత్య వెనుక వున్న మిస్టరీ చేధించాలనే జిజ్ఞాసకి తన కుటుంబానికి న్యాయం జరగాలనే తపనకి రామశర్మ భార్య మౌనమే సమాధానమయ్యింది. ఆమె ఒక్క చుక్క కన్నీరు కూడా కార్చలేదు. చేతిలో వున్న పని విడువలేదు. స్వామి మాట్లాడడం అయిపోగానే ఇక వెళ్లవచ్చు అన్నట్లు చూసింది. ఆ చూపులో బాధకాని, నిస్సహాయత కాని కన్పించడం లేదు. అన్నీ అయిపోయాకిక చేసేదేమిటి? అనే శ్మశాన వైరాగ్యం కాబోలు అని ఆ చూపుకు అర్థం అన్వయించుకొని వెనుదిరిగాడు స్వామి. తన పనుల్లో పడి ఊరకుండిపోయాడు.

★★★

ఒక పూట తర్జన భర్జనల తర్వాత వీరబాబు స్నేహితులను వెంటబెట్టుకొని రామశర్మ ఇంటికి వచ్చింది పద్మావతి. శర్మ భార్య వాళ్లకేసి నిర్వికారంగా ఒక చూపు చూసింది. ఆ చూపుకు కుర్రాళ్లకి మాట పెగలక నిశ్శబ్దం ఆవరించింది. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే చిత్రంగా తోచింది. ఏం మాట్లాడాలో తోచక గమ్మున వుండిపోయ్యారు. పద్మావతి నోరు విప్పింది.

'నాకు వున్న ఒక్క ఆసరా, చేతికంది వచ్చిన ఒక్క కొడుకును దారుణంగా హత్య చేశారు. అందరూ అనుకుంటున్నట్లు కనకయ్యే ఈ హత్యచేసి శర్మగారిపై నెట్టాడని నేనూ అనుకున్నాను. కానీ మా వాడి స్నేహితులు నాకొక నిజం చెప్పారు. అది విన్న నా హృదయం దహించుకుపోతోంది. శోకం కమ్ముకురాగా పద్మావతి కళ్ళలో నీళ్లు ఉబికివచ్చాయి. ఉద్వేగంతో ఆమె గొంతు పూడుకుపోయింది.

శర్మ భార్యలో కొంచెం కదలిక వచ్చింది. ఒక కుర్రవాడు నోరు విప్పాడు.

"ఈ నేరం ఎవరు చేసి వుంటారో మాకు తెలుసు..."

శర్మ భార్య మొహం మళ్లీ ఏ భావం లేకుండా మారిపోయింది.

"మీ భర్త నిర్దోషని కేసు ఫైల్ చేస్తే అసలు నేరస్తులు బయటకొస్తారు" కుర్రవాడి స్వరంలో ఏదో చెయ్యాలనే ఉత్సాహం, స్నేహితుని చంపిన వాళ్లపై ద్వేషం, సమాజంపై ఒక విధమైన కసి ధ్వనించాయి.

శర్మ భార్య మౌనంగా నిరాసక్తంగా తల తిప్పుకుంది.

అది గమనించిన అతను, "మీరా పని చెయ్యకపోయినా పద్మావతి గారిచే మేము కేసు వేయిస్తాం. దోషులకు శిక్ష పడేంత వరకు పోరాడతాం" అన్నాడు.

"ఐతే నాతో పనేంటి. మీరు వెళ్లవచ్చు" అన్నట్లు చూసి శర్మ భార్య ఇంటి లోపలకి వెళ్లడానికన్నట్లు కదిలింది.

వాదనలతో గాని, బెదిరింపులతో కాని పన్లు జరగవనే నిజం అనుభవపూర్వకంగా తెలిసిన పద్మావతి తన శోకం నుండి తేరుకుని ఆమెతో అంది.

"మీరు మీ భర్త నిర్దోషని తెల్సిన తర్వాత అతనిని ఎందుకు జైలు నుండి విడిపించకూడదు? మాతో కూడా మీరు నిలబడితే, మాకు సాయం చేసిన వాళ్లే కాక మీ కుటుంబం పైపడిన అపవాదు కూడా తొలిగిపోతుంది కదా? ఆలోచించండి"

"ఆయన అక్కడ వుంటేనే మా అందరికి మంచిది " నెమ్మదిగా అంది శర్మ భార్య. అదిరిపడ్డారు యువకులు. అర్థంకానట్లు చూసింది పద్మావతి.

"బయట వుంటే తాగి తందనాలాడతారు.తాగి తాగి ఆయన శరీరం కుళ్లిపోయింది. చికిత్స చేయించేందుకు మా దగ్గర డబ్బు లేదు. మాకు పూట గడవడమే కష్టంగా వుంది. ఆయన బయటుండి మాకు చేసే సాయం ఏమీ లేదు. భారం తప్ప. ఆయన గురించి ఆలోచించడం ఎప్పుడో మానేశాం. జైల్లో వుంటే మద్యం దొరకదు కదా! హాస్పిటల్ ఉచితం కాబట్టి ఆయన బాగుపడే అవకాశం కొద్దిగానైనా వుంది"




"మరి మీ కుటుంబం పరువు?"

"అదెప్పుడో పోయింది"

"కాని అసలు దోషులకి శిక్ష పడడం లేదు కదా!" అన్నాడో యువకుడు.

"అది నాకు సంబంధించని విషయం"

"ఇది దారుణం" మరొక యువకుడు ఆవేశపడ్డాడు.

"ఏది దారుణం? నా భర్త నాకు ఏడుగురు పిల్లల్ని కనడమా? ఆయన తాగుడుకు బానిసై మమ్మల్ని గాలికొదిలెయ్యడమా? మాలాంటి వాళ్ల ఉసురు కొట్టి మద్యం అమ్మి మనుషుల శవాల మీద గవర్నమెంటు డబ్బు సంపాదించడమా? ఉన్న ఉద్యోగం ఊడి, దిక్కులేకుండా వున్న మమ్మల్ని ఎవ్వరూ పట్టించుకోకపోవడమా? ఏది దారుణం? చదువుకున్నారుగా చెప్పండి?" విసిగి వేసారిన గొంతుతో ఇప్పుడిప్పుడే పౌరసత్వం పుచ్చుకున్న భారతీయుల్ని ప్రశ్నించిందామె.

"వీటన్నింటికి వీరబాబు హత్యకు ఏమిటి సంబంధం?అవతల దోషులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు" యువకునికి ఆవేశం దిగలేదు.

"దోషులు?" నవ్వింది శర్మ భార్య. "ఎవరు దోషులు కారు? ఊళ్లో ఎవ్వరిని చంపని వాళ్లు మీ స్నేహితుణ్నే ఎందుకు చంపినట్లు? ఏం మిమ్మల్ని చంపలేదే?"

"అస్సలు జాలి లేకుండా మాట్లాడుతున్నారు?" ఆవేశం దిగ్భ్రాంతిగా పరిణమించింది వాళ్లకి.

నవ్వింది ఆమె. పిచ్చిపట్టినట్లుగా, దెయ్యం పూనినట్లుగా నవ్వుతూనే వుంది. బిత్తరపోయిన వాళ్ల మొహం వంక చూస్తూ స్థిరంగా అంది.

"జాలి... ఎవరి మీద జాలి పడాలి? తండ్రి చేతకానివాడై గాలికి పెరుగుతున్న నా పిల్లల మీదనా? చచ్చి స్వర్గాన హాయిగా వున్న వీరబాబు మీదనా? దరిద్రంతో

నిముషానికి లక్ష రూపాయలు తీసుకుందని, పది నిముషాలకు పదిలక్షలు తీసుకుందని ఇటీవల మల్లికా షెరావత్ మీద తెగ పుకార్లే వచ్చాయి. అవన్నీ ఏమోగానీ ఇప్పుడు బిపాషా చేస్తున్న విమర్శలు మాత్రం తనను కలతకు గురిచేస్తున్నాయి. జాన్ అబ్రహామ్‌ను మల్లికా లైన్‌లో పెడుతోందని, అతన్ని తిన్నగా తనవైపు లాక్కుంటోందని బిపాషాకు అనుమానం. మొన్నామధ్య మల్లికపై రుసరుసలాడింది. దీంతో ఖంగుతిన్న మల్లిక మాత్రం కాస్తంత నెమ్మదిగానే జవాబిచ్చింది. ఎవర్నీ విడదీసే ఉద్దేశ్యం నాకు లేదు. ఆ పాపం నాకెందుకు. సరదాగా మాట్లాడినా అలా అపార్థం చేసుకుంటే నేనేమీ చేయలేను. అలాగైతే నేను ప్రతిరోజూ ఎంతోమంది మగాళ్లతో మాట్లాడుతూంటాను.. అవన్నీ ఇల్లీగలేనా అంటోంది. అనుమానం వచ్చిన తరువాత ఎన్ని నీతులు చెబితే మాత్రం బిపాషా మంట తగ్గుతుందా?

పోరాటం చేస్తున్న మా మీదనా? చక్కగా ఉద్యోగం చేస్తూ పిల్లవాణ్ని యూనివర్సిటీలో చదువు చదివించగల ఆమె మీదనా? తల్లి శ్రమ మీద గౌరవం , ఆమె ప్రేమకు విలువనివ్వడం తెలీక మదమెక్కి ప్రాణం మీదకు తెచ్చుకున్న మీ స్నేహితుడి మీదనా? లేక అన్నీ గాలికొదిలేసి బాధ్యత లేని నా మొగుడి మీదనా? ఎవ్వరి మీదనయ్యా జాలి చూపాలి? వెళ్లండి మీరు చేసేది మీరు చెయ్యండి. మా వద్దకు మాత్రం రాకండి. తెల్లవారితే ఐదువేళ్లు లోపలికి ఎలా వెళతాయా అని ఆదుర్దా పడుతూ, నెల తిరిగే సరికి వుంటున్న ఇంటికి అద్దె ఎలా చెల్లించాలో తెలియక సతమతమవుతూ, పండగపూటైనా శుభ్రమైన బట్టలకు నోచుకోక జంతువుల్లా బ్రతుకుతున్న మాకు జాలి, ప్రేమ, కరుణ ఎలా తెలుస్తాయి? ఏది మంచో ఏది దారుణమో తెలుసుకునే స్థితిలో మేము లేము వెళ్లండి. సమాధిలో నుండి వీరబాబు బతికి వస్తాడేమో ప్రయత్నించండి. లోకంలో న్యాయం నిలబెట్టండి. సాధించండి. నేరస్తులకు శిక్షపడేట్లు చెయ్యండి. మాకు ఒరిగేదేమి లేదు. పొయ్యేది ఏమీ లేదు.'' ఇంట్లోకెళ్లి ధభీమని తలుపు వేసుకుంది ఆ పిల్లల తల్లి.

నిర్ఘాంతపోయిన పద్మావతి, క్షణం క్రితం కట్టలు తెంచుకొని ప్రవహించిన ఆవేదనకి, ఉప్పెనలా ముంచెత్తిన ఆవేశానికి చేష్టలుడిగిన యువకులు నిస్సహాయంగా వెనుదిరిగారు.

★★★

మనవడి మీద బెంగతో ముసలాయన కాలం చేసాడు. పద్మావతి ఉదాసీనంగా మారి ఏ నిర్ణయమూ తీసుకోకపోవడంతో వీరబాబు స్నేహితులు వారి వారి జీవన సమరంలో మమేకమయ్యారు. ఆర్నెల్ల తరువాత పద్మావతి రేపల్లెకు ఉద్యోగం బదిలీ చేయించుకొని, ఊళ్లో వున్నిల్లు అమ్మివేసింది. సామన్లన్ని ట్రాన్సుపోర్టులో వేసి బ్యాంకులో వీరబాబు కోసం దాచిన డబ్బుతో శర్మ కూతుళ్లకి బంగారం కొని, అభిమానంతో సంశయిస్తున్న శర్మ భార్యతో ''నీ పిల్లలు నా పిల్లలు అని తృప్తి పడే అవకాశం కాదనకా'' అని కళ్లనీళ్లు పెట్టుకుంది. ఆనక వాళ్లకు బట్టలు కొనిపెట్టి జీవితంలో మళ్లీ అచ్యుతపురం తిరిగి చూడకుండా వెళ్లిపోయింది.

వీరబాబుని కూడా కనకయ్యే చంపాడని జనం అనుకోవడంతో అతని రౌడీ ఇమేజీ మరింతగా పెరిగింది. అన్ని రకాల చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలతో పాటు పందుల పెంపకం చేపట్టి, ఊరికి అంటు వ్యాధులు ప్రసాదించాడతను. అతని విపరీత చేష్టలు మితిమీరడంతో పోలీసుల్ని బ్రతిమలాడుకొని డబ్బిచ్చి మరీ కొట్టించింది అతని భార్య. వాళ్లు కొట్టిన కొట్టుడుకు మంచం పట్టాడు కనకయ్య. అతనికి సేవలు చేస్తూ ప్రేమంటే ఏంటో, దాని ఔన్నత్యం ఏంటో రుచిచూపిస్తూ అతనిలోని మంచితనం మళ్లీ వికసించకపోదా అనే ఆశతో అతన్ని తిరిగి మనిషిని చేసే ప్రయత్నంలో పడింది అతని భార్య.

ఇక ఆ ఊళ్లో మరో మూడు వింతలు జరిగాయి. ఒకటి ఊటీ నుంచి తిరిగొచ్చిన రత్నమాల ఊళ్లో విశేషాలు తెలిసి, మరి యూనివర్శిటీకి వెళ్లలేదు. ఆమె సినిమాలు చూడడం మానేసింది. ఎప్పుడూ తండ్రిని అంటిపెట్టుకుని వుండే ఆమె తండ్రితో మాట్లాడడం మానేసింది. నవ్వుతూ తుళ్లుతూ వుండే ఆమె బయటకి కన్పించని వేదనని,న వ్యక్తం చెయ్యలేని ఆగ్రహాన్ని పట్టుదలగా మరల్చుకొని శ్రద్ధగా చదువులో పడిపోయింది. అమెరికాలో పై చదువులకి టోఫెల్, జీఆర్‌యిలకు ప్రిపేర్ అవడానికి ఉపక్రమించింది.

పద్మావతి సగటు భారత స్త్రీ. ప్రేమ మైకంలో స్నేహలత చావుకు కారణమై తప్పు చేసినా, ఆపై వెరిచి పారిపోకుండా తన తప్పు సరిదిద్దుకుంది.

రెండేళ్ల తర్వాత రామయ్య కొడుక్కి, రత్నమాలకు వివాహం జరిపించాడు కులం పట్టింపును పక్కన పెట్టిన శివశంకర్.

సుబ్బారావు 'పవనపుత్ర' సినిమా హాల్లో చిరంజీవి బొమ్మ రిలీజుకు తెచ్చుకున్నాడు.

ఈ చిత్రాలన్నీ గమనిస్తున్న సుబ్బారావు కూతురు శ్రావణి స్నేహితుడైన వీరబాబుని, అతని పద్మావతిని తలుచుకొని కంటతడి పెట్టింది. తండ్రితో, శంకర్‌తో పోరాడి శర్మ కుటుంబానికి, తన్నులు తిని మంచాన పడిన కనకయ్య కుటుంబానికి కొంత సహాయం అందించే సరికి ఆమెకి 'పెద్దరికం' ఎంత వంకరగా వుందో స్పష్టంగా తెలిసొచ్చింది. చదువుకున్నది కాబట్టి సంబాళించుకొని ఊరిలో మరో సంచలనం సృష్టించింది. అది శంకర్‌కు ఎదురుగా వెళ్లి సర్పంచి ఎన్నికలకి, తండ్రికి తెలియకుండా నామినేషన్ వెయ్యడం. అయితే 'ఆడపిల్ల గడప దాటి జనం మధ్యలో పడితే లోకజ్ఞానం అబ్బి దారికొస్తుంది' అనే భరోసాతో తన నామినేషన్ ఉపసంహరించుకొని ఆమెను సర్పంచ్ కానిచ్చి ఊరి ఆనవాయితిని నిలబెట్టాడు. ఐదు సంవత్సరాల పాటు ఊరికి పట్టిన బూజును, మనుషులకు పట్టిన దుమ్మును దులిపి బద్ధకాన్ని ఒక తీత తీసి, యువత అంటే ఏమిటో చూపించి ఆనంద్ అనే కుర్రాడిని పెళ్లి చేసుకొని ఆస్ట్రేలియా వెళ్లిపోయిందామ్మాయి. ఆసరికి ధనిక, పేద తారతమ్యం లేకుండా ప్రతి మనిషిలో వంకరతనం కన్పించింది. ఎటొచ్చి అవకాశాన్ని బట్టి, అవసరాన్ని బట్టి దాని కొలతలు మారుతుంటాయని గ్రహించింది.

★★★

''కనకయ్యపై నీ అభిప్రాయం ఏమిటి?'' అడిగాడు ఆనంద్ శ్రావణిని.

''దుర్మార్గుడు అతని భార్య మనింట్లో పనికి వస్తుండేది. అతని విపరీత చేష్టలు చెప్తూ గాయాలు చూపించేది. అతని కూతుళ్లు నాకు జూనియర్స్. మంచి పిల్లలు. అభిమానం గల కుటుంబం.

''కనకయ్య గురించి నీ అభిప్రాయం తప్పు. అతని బాహ్య స్వరూపమే చూసారు మీరందరూ. నిజానికతను చాలా మంచివాడు, కుటుంబం కోసం, పాటుపడిన వాడతను. తన తండ్రి చేతకానివాడైతే తాను చదువుకొని కష్టం చేసి అక్కచెల్లెళ్ల పెళ్లిళ్లు చేసాడు. కుటుంబానికి వెన్నె తెస్తాడనే నమ్మకంతో థామస్‌కు సహాయపడ్డాడు. ప్రేమ మత్తు కమ్మి థామస్ నమ్మక ద్రోహం చేసేసరికి, తన చదువుకి సంస్కారానికి అబ్బిన పరిమితమైన 'జ్ఞానం' నిస్సహాయతకు గురవ్వగా అలముకున్న చీకటిలో దారితప్పాడు. 'లోకం' అతని మంచితనాన్ని ప్రోత్సహించకుండా, అతనిలోని దుష్టుడికి ఊతం ఇచ్చింది. కనకయ్యని కరెక్ట్ చేసేవాడేకరువయ్యాడు. ఫలితం ఊరే అతనిలోని రాక్షసుడ్ని కొనితెచ్చుకొంది''

''అయితే థామస్, పద్మావతిలదే తప్పంటారా?''

''థామస్ విషయానికి తర్వాత వద్దాం. పద్మావతి సగటు భారత స్త్రీ. ప్రేమ మైకంలో స్నేహలత చావుకు కారణమై తప్పు చేసినా, ఆపై వెరిచి పారిపోకుండా తన తప్పు సరిదిద్దుకుంది. కనకయ్య ఆశలు థామస్ నెరవేర్చలేని సందర్భంలో ఆమె నిలబడింది. ఊరికి వాడకి తన ఉపాధ్యాయ వృత్తితో వెలుగు పంచింది. అసహ్యించుకుంటున్న వాళ్ల మధ్య నిరంతరం చస్తూ బతుకుతూ కూడా వాళ్ల ఉన్నతికై పాటుపడింది. థామస్‌తో సంక్రమించిన బంధాలన్నీ అంతమైనాక మాత్రమే ఆమె ఊరు విడిచింది. అదే విధంగా రామశర్మ భార్య కానీ, కనకయ్య భార్యకానీ కష్టాలకు వెరచి, బాధలకు భయపడి పారిపోలేదు. తమకున్న జ్ఞానానికంటే మిన్నగానే చీకటితో పోరాడుతున్నారు. తమ భర్తలను కఠినంగా సంస్కరించుకున్నారు. రామశర్మ ఆరోగ్యం బాగుపడి సత్ప్రవర్తనకు శిక్ష తగ్గగా, ఊరికి తిరిగి వచ్చాడు. కనకయ్య కూడా పూర్తిగా మంచి మార్గానికి మారాడు.''

''మరి వీరబాబు హత్య?''

ఆ రాత్రి పొలం పన్ను కోసమని, వాడలోని కూలీలతో మాట్లాడి, సర్పంచ్ శంకర్ పెద్ద కొడుకురంజిత్, పాలేరుతో కలిసి వాడ నుంచి తిరిగివస్తుండగా దెయ్యాల తోపులో తారసపడ్డాడు వీరబాబు.

వాడ్ని దొరకబుచ్చుకొని ''తన చెల్లెలి జోలికి రావద్దంటూ'' హెచ్చరించిన రంజిత్‌తో, తన వితండవాదంతో, వాగ్వివాదానికి దిగాడు వీరబాబు. వాడి వాదానికి విసిగిన రంజిత్ వీరబాబు చెంప చెళ్లుమన్పించగా వీరబాబు తిరగబడ్డాడు. వీళ్లిదర్ని విడదీయబోయిన పాలేర్ని తన్నడంతో వాడు కోపించి వీరబాబుని ఒక్క తోపుతోసాడు. ఆ తోపుకి బొక్కబోర్లా పడిన వీరబాబు తల చీకట్లో రాయికి బలంగా కొట్టుకోవడంతో తల పగిలి అక్కడికక్కడే మరణించాడు. చేతికర్ర కిందపెట్టి శ్వాస చూస్తుండగా కర్రకు రక్తం అంటింది. గుండెలదరగా ఊళ్లోకి పరుగుతీస్తుంటే రామశర్మ ఎదురుపడ్డాడు. పాలేరు చీకట్లో కంగారుగా గుద్దిన తాకిడికి శర్మ గోతిలో పడి స్పృహ తప్పాడు. పాలేరు కర్ర శర్మ దగ్గరల్లో పడింది. కాళ్లా గట్టెక్కి ఇంటికి పరిగెత్తిన రంజిత్, అతని పాలేరు శంకర్‌కు విషయం చెప్పారు. కొడుకుని బయటవెయ్యడానికి శంకర్ తన మిత్రుల సాయం కోరాడు. తర్వాత జరిగిన పరిణామాలు అందరికీ తెలిసినవే'' గట్టిగా ఊపిరి పీలుస్తూ ఆగాడు ఆనంద్.

''అంటే రత్నమాల?''

''అవును, రత్నమాల వీరబాబు ప్రేమించుకున్నారు.''

★